క్లుప్తంగా

జగనన్న కాలనీల్లో వసతుల కల్పనకు చర్యలు

పాలకోడేరు: జిల్లాలోని జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపట్టినట్టు జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి ఆనంద్‌కుమార్ తెలిపారు. విస్సాకోడేరు పైపుల చెరువు వద్ద జగనన్న కాలనీని బుధవారం ఆయన పరిశీలించారు. జిల్లాలో గృహ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని, జనవరి నాటికి నిర్మాణాలు పూర్తిచేసేందుకు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన 163 మందికి ఇళ్ల పట్టాలు అందించారన్నారు. లేఅవుట్‌లో ఇళ్లకు పంచాయతీ నుంచి విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు చేపట్టామన్నారు. హౌసింగ్ ఈఈ రమణ, డీఈ శివరామరాజు, సీఈ ప్రసాద్, ఏఈ నరసింహారావు తదితరులు ఉన్నారు.

ఆకివీడులో తాగునీరు, పారిశుధ్యానికి ప్రాధాన్యం

ఆకివీడు: నగర పంచాయతీ పరిధిలో తాగునీరు, పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత నిస్తూ చర్యలు తీసుకుంటున్నామని చైర్‌పర్సన్ జామి హైమావతి చెప్పారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం ఆమె అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మంచినీటి చెరువుల నుంచి పైప్‌లైన్ల విస్తరణ, ఆయా ట్యాంకుల వద్ద ఫిల్టర్ బెడ్‌లలో ఇసుక మార్పు తదితర వాటి కోసం అజెండాలో తీసుకువచ్చిన విధంగా నిధులు కేటాయించి పనులను త్వరితగతిని పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. అజెండాలోని పంచాయతీ స్థలం ప్రవేటు స్కూల్‌కు అద్దెకు ఇచ్చే అంశంపై సభ్యులు డీసెంట్ రాసి వాయిదా వేశారు. పట్టణంలోని పలు వార్డుల్లో దోమల బెడద ఉందని, ఫాగింగ్ మెషీన్ల ద్వారా దోమల మందు పిచికారీ చేయాలని పలువురు వార్డు కౌన్సిలర్లు కోరారు. కార్యక్రమంలో కమిషనర్ జి.కృష్ణ మోహన్, వైస్ చైర్మన్ వంగా జ్యోత్స్న, పుప్పాల పండు, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు కట్టా రవీంద్రనాథ్ ఠాగూర్, మోటుపల్లి కుమారి, నిమ్మల నాగు, కటికతల జాన్ వెస్లీ, తిరుమారెడ్డి మాధవి, జిల్లా పెద్దిరాజు, దొడ్డి జగదీష్, అప్రవున్నీసా, గుండుగొలను సావిత్రి, ఎండీ జక్కీ, మన్నే లలితాదేవి, ప్రతిపక్ష కౌన్సిలర్లు పాల్గొన్నారు.

షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విష్ణు విద్యార్థుల ప్రతిభ

భీమవరం: కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ ఆధ్వర్యాన నిర్వహించిన సెంట్రల్ జోన్ అంతర్ కళాశాలల మహిళల షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీలో భీమవరం విష్ణు ఉమెన్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు బుధవారం చెప్పారు. కళాశాలలో విజేతలను అభినందించిన సందర్భంగా వివరాలను వెల్లడించారు. ఈనెల 24, 25 తేదీల్లో ఏలూరులోని సర్ సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన పోటీల్లో తమ విద్యార్థులు జె.శ్యామల గౌరి, బి.సాయిలక్ష్మి ప్రథమ స్థానంలో నిలిచి సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల షటిల్ (మహిళలు) పోటీలకు ఎంపికయ్యారన్నారు. అనంతరం విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ జి.సునీత తదితరులు అభినందించారు.

సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు ఎంపిక

భీమవరం: జేఎన్‌టీయూకే వాలీబాల్ సెలక్షన్స్‌లో భీమవరం విష్ణు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి సీహెచ్ నితిన్ చంద్ర ఎంపికైనట్లు కళాశాల పీడీ ఎం.శ్రీనివాసరావు చెప్పారు. విద్యార్థిని బుధవారం అభినందించిన సందర్భంగా విలేకరులకు వివరాలను వెల్లడించారు. ఈనెల 24వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఏలూరు సీఆర్ఆర్ కళాశాలలో జేఎన్‌టీయూకే వాలీబాల్ సెలక్షన్స్ జరిగాయన్నారు. నితిన్ చంద్ర డిసెంబర్ 22వ తేదీ నుంచి కర్ణాటకలోని బెల్లారి వీటీయూ యూనివర్శిటీలో జరిగే సౌత్ జోన్ వాలీబాల్ పోటీల్లో పాల్గొంటాడన్నారు. అనంతరం విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ దశిక సూర్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

'ఆడుదాం ఆంధ్రా'ను దిగ్విజయం చేయాలి

వీరవాసరం: 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఎంపీడీవో పి.జ్యోతి పిలుపునిచ్చారు. 15 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఆయా గ్రామ సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చెప్పారు.

జువైనల్ హోమ్‌కు అత్యాచార నిందితుడు

ఉండి: మండలంలోని ఓ గ్రామంలో బాలికపై అత్యాచార ఘటనపై నమోదైన పోక్సో కేసులో నిందితుడిని ఏలూరు జువైనల్ జడ్జి ఎదుట బుధవారం హాజరు పరిచినట్లు, అనంతరం అతనిని జువైనల్ హోమ్‌కు తరలించారని ఆకివీడు సీఐ కె.సత్యనారాయణ తెలిపారు. కేసు మంగళవారం నమోదు అయ్యింది. బాలికపై అత్యాచారం జరిగిన సమయంలో నిందితుడు మైనర్ కావడంతో జువైనల్ జడ్జి ఎదుట హాజరుపరచినట్లు సీఐ తెలిపారు.

రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

పాలకోడేరు: రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. బుధవారం కుముదవల్లిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. తొలుత సచివాలయం వద్ద ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ బోర్డును ప్రదర్శించారు. పార్టీ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకాలు అమలు కావాలంటే జగనన్నే కావాలి అన్నారు. గ్రామంలో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసినట్లు చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఎన్నో ప్రభుత్వాలు మారాయని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో అన్ని వర్గాల ప్రజలు మెచ్చేలా పాలన అందిస్తున్నట్లు తెలిపారు. బీసీలకు రాజ్యాంగబద్ధమైన పదవులు కట్టబెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరాజు వంశీకృష్ణంరాజు, అంగరాజు సత్తిబాబు, ఎంపీటీసీ తోట ఆలీస్ మేరీ, తొమ్మిదేళ్ల సుబ్రమణ్యం, బొక్కా రాంబాబు, కటిక సాయి, గెద్దం జోషి దెందుకూరి వెంకటరాజు, గరగపర్రు అబ్బులు, పాలా రాధాకృష్ణ, నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు అధికారులు పాల్గొన్నారు.



పాలకోడేరు: కుముదవల్లిలో పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించిన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



భీమవరం అర్బన్: భీమవరం మండలం దొంగపిండి గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకువచ్చి అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పిస్తున్నారని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలం దొంగపిండి గ్రామంలో ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ నరసింహరాజు మాట్లాడుతూ పేదలకు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా వైద్యం అందించడం, 104 ద్వారా నెలకు 4 సార్లు గ్రామాల్లో వైద్యం, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా రోగులను గుర్తించి వైద్యం అందించడం, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెగా వైద్య శిబిరాలు, డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకం, ఆరోగ్య శ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యం అందిస్తూ వైద్యాన్ని పేదలకు చేరువ చేస్తున్నారన్నారు. అంతేకాక నవరత్నాల పథకాలు ద్వారా సంక్షేమ ఫలాలు అందిస్తూ ప్రతి కుటుంబానికి రూ.50 వేల నుంచి రూ.10 లక్షలు వరకు మేలు చేకూర్చారన్నారు. జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, వైస్ ఎంపీపీ తిరుమాని గంగాభవాని, తిరుమాని ధనంజయ రాజు, రేవు నాగరాజు, నాగిడి తాతయ్య, బొడ్డు కొండయ్య, అండ్రాజు వెంకట్రాజు, రేవు బాలకృష్ణ, సర్పంచ్‌లు కోళ్ల బాలకృష్ణ, రామాని శివాజీ వర్మ, ఆరేటి సత్య వెంకట వీరాస్వామి నాయుడు, తిరుమాని శ్రీను, శ్రీరామపురం ఫణిరాజు, తిరుమాని తులసీరావు, నాగిడి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం సంతకెళ్లతాది జాగ్రత్త

ఆకివీడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా మళ్లీ ప్రమాణ స్వీకారం చేయకపోతే రాష్ట్రంలో సంక్షేమం సంతకెళ్లుతుందని, అభివృద్ధి అడ్రస్సు లేకుండా పోతుందని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) అన్నారు. మండలంలోని కుప్పనపూడిలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయం వద్ద అభివృద్ధి కార్యక్రమాల బోర్డును, ప్రధాన సెంటర్‌లో పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో శ్రీను మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు పేదలు, పెత్తందారుల మధ్య పోటీ అన్నారు. టీడీపీ, జనసేన రెండూ దొందూ దొందేనని ఆరోపించారు. పథకాలు ఎత్తేసేందుకు కుట్ర పన్నుతున్నాయన్నారు. బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. సీఎం జగన్ నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని చెప్పారు. ఎంపీపీ కఠారి జయలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్ అమలు జేసిన పథకాలతో పేదల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయన్నారు. పేదల ఎదుగుదలను టీడీపీ, జనసేన ఓర్వలేకపోతున్నాయని ఆరోపించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య మాట్లాడుతూ అన్నదాతలను ఆదుకున్నది జగనేనన్నారు. జగన్‌తోనే రైతులు పండుగ చేసుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అన్యం కృష్ణ, జేసీఎస్ కన్వీనర్లు పుప్పాల పండు, శిరపు శ్రీనివాస్, మండల బూత్ కన్వీనర్ అంబటి రమేష్, పార్టీ గ్రామ అధ్యక్షుడు మెంటే లక్ష్మణరావు, కట్రెడ్డి సత్యనారాయణ, మెంటే రాముడు, నూకల సత్యనారాయణ, పన్నాసి వెంకన్న, కొల్లి వెంకట సత్యవతి, పోసింశెట్టి మణి, నల్లగంజి భాస్కరరావు, కార్యదర్శి ఆనంద్, సచివాలయ సిబ్బంది. వలంటీర్లు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి

వీరవాసరం: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు తెలిపారు. బుధవారం కొణితివాడ–2లో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కొణితివాడ–2 సచివాలయం పరిధిలో సుమారు రూ.25 కోట్లు మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగినట్లు తెలిపారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యాన అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున జరుగుతుందని చెప్పారు. అనంతరం సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బీశెట్టి లక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, గొలగాని సత్యనారాయణ, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, గూడూరి ఓంకార్, వీరవల్లి శ్రీనివాస్, నాగరాజు పద్మకళ, పెంటకోటి సైదేశ్వరరావు, జోగి రామాంజనేయులు, మాళ్ల శివ గోవిందు, బీశెట్టి కోటేశ్వరరావు, నాగరాజు గోపిరాజు, చికిలే మంగతాయారు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్

కాళ్ల: సంక్షేమ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గణేష్న రాంబాబు తెలిపారు. దొడ్డనపూడిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని గ్రామ సచివాలయం – 2 పరిధిలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిజిటల్ బోర్డును ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని చెప్పారు. నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పీవీఎల్ నర్సింహరాజును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో సుమారు రూ.20 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. ఇదే విషయాన్ని కన్వీనర్లు, వలంటీర్లు గృహసారథులు ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు గుండా సాయి, ఎంపీటీసీ జగన్, కొల్లి రామకృష్ణ, దేవి వరప్రసాద్, పల్లికొండ నవీన్, కొల్లి సూర్య సుబ్బారాయుడు, పెనుమత్స రంగరాజు, పార్టీ నాయకులు, వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీఎం జగన్‌నే మళ్లీ గెలిపించుకోవాలి

భీమవరం ప్రకాశం చౌక్: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్ సీపీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం స్థానిక 5వ వార్డులో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని అల్లూరి శ్రీనాగవల్లి, రాజేష్ ఆధ్వర్యాన నిర్వహించారు. తొలుత వైఎస్సార్ సీపీ నాయకులు ర్యాలీ చేపట్టారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సభ నిర్వహించారు. సభకు పార్టీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య అధ్యక్షత వహించారు. సభలో గూడూరి ఉమబాల, పేరిచర్ల సత్యనారాయణ రాజు, రేవూరి గోగురాజు, గంటా సుందర్‌కుమార్, పాలపర్తి జోనా, పాలివేలి మంగ, గుంటి ప్రభు తదితరులు మాట్లాడారు. నల్లం రాంబాబు, సాగి కృష్ణంరాజు, ఏఎస్ రాజు, మానేపల్లి నాగన్నబాబు, మద్దుల కరుణాకర్, నందమూరి ఆంజనేయులు, కానబోయిన వెంకటరమణ, వేంద్ర విజయ దుర్గ, కొప్పుల వర్మ, రుద్రాక్షల శ్రీను, బొత్స ధర్మ, బుద్ధరాజు రామకృష్ణ వర్మ, 5వ వార్డ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెప్పింది చేసిన గొప్ప నాయకుడు జగన్

ఉండి: రాజకీయాల్లో మోసాలు చేసే నాయకులను ఇంతకాలం చూసామని, కానీ చెప్పింది చెప్పినట్టు చేసి ప్రజలకు మంచి చేసిన ఒకే ఒక్కడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు అన్నారు. మండలంలోని కలిగొట్ల, ఆరేడు సచివాలయ పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కలిగొట్ల గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును నాయకులు ప్రారంభించారు. అనంతరం ఆరేడులో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోకి వెళుతుంటే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాజకీయాల్లో ఏ పార్టీ నాయకులకు ఇంత గొప్ప గౌరవం దక్కలేదన్నారు. ఇదంతా సీఎం జగన్ వల్లనే సాధ్యమైందన్నారు. రాజకీయాల్లో మోసం చేయడం ఓట్లు దండుకోవడం పరిపాటిగా ఉండేదని అదంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాకమునుపే అని అన్నారు. ఇప్పుడంతా పారదర్శకంగా జరుగుతుందన్నారు. కుల, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందజేస్తున్నారన్నారు. అందుకే ప్రజలంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ రావాలని, మళ్ళీ కావాలని కోరుకుంటున్నారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరూ రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు పొందుకున్నారన్నారు. కార్యక్రమంలో కలిగొట్ల, ఆరేడు పార్టీ గ్రామ అధ్యక్షుడు చింతలపాటి రఘుపతిరాజు, ఆలమూరి కృష్ణ, సర్పంచ్ కట్రెడ్డి బ్రహ్మానందం, నిమ్మల కేశవ కుమార్, బులుసు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆకివీడు: కుప్పనపూడిలో వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ శ్రీను



వీరవాసరం: కొణితివాడలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు



కాళ్ల: దొడ్డనపూడి గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, నాయకులు



భీమవరం ప్రకాశంచౌక్: భీమవరం 5వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండాను ఎగుర వేస్తున్న నాయకులు



ఉండి: కలిగొట్లలో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

ఉండి ఎమ్మెల్యే రామరాజుకు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు సవాల్

ఉండి: గూగుల్ ఎమ్మెల్యే మంతెన రామరాజు నియోజకవర్గంలో మీరు చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు సవాల్ విసిరారు. పాలకోడేరు మండలంలో టీడీపీ ఎమ్మెల్యే ఉండి నియోజకవర్గం అభివృద్ధిపై నోటికొచ్చినట్లు మాట్లాడటంపై బుధవారం ఆయన ఉండి నాల్గో సచివాలయ కన్వీనర్ రాయి సతీష్ ఇంటి వద్ద నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో విరుకుపడ్డారు. పీవీఎల్ మాట్లాడుతూ ప్రజలకు ఎమ్మెల్యే కావాలంటే గూగుల్‌లో వెతకాలని మాట్లాడుతున్నారంటే చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యేగా ఉండి తన సొంత గ్రామం కలవపూడికి కూడా రోడ్డు వేయించుకోలేని వ్యక్తి తనపై నిందలు వేయడం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు. జువ్వలపాలెం నుంచి కలవపూడికి రూ.3.30 కోట్లతో రోడ్డు వేయించింది తానేనని అన్నారు. కావాలంటే రికార్డులు పరిశీలించుకోవాలని సూచించారు. నేను ఎమ్మెల్యేను కాకపోయినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్పగించిన బాధ్యతలను బట్టి నియోజకవర్గంలో సిద్ధాపురం నుంచి ఆకివీడు 6 కిలో మీటర్లు రూ.2.50 కోట్లతో, పాందువ్వ నుంచి ఆరేడు 3 కిలో మీటర్లు రూ.1.50 కోట్లు, బొండాడ నుంచి మాలవానితిప్ప రూ.1.60 కోట్లు, పెదకాపవరం నుంచి గుమ్ములూరు 4 కిలో మీటర్లు, రూ.2.07 కోట్లు, పెదఅమిరం పుంతరోడ్డు 1 కిలో మీటరు, 0.80 కోట్లు, బీవీ రాజు విష్ణు కాలేజ్ నుంచి యండగండి వరకు 9 కిలో మీటర్లు రూ.15 కోట్లతో రోడ్లు వేయించడం జరిగిందని అన్నారు. అంతేకాక మహదేవపట్నం నుండి చిలుకూరు రూ.3 కోట్లతో టెండర్లు పిలిచి ఖరారు చేయడం జరిగిందన్నారు. ఆకివీడు నుండి కుప్పనపూడి 2 కిలో మీటర్లు, 2.50 కోట్లతో టెండర్లు పిలిచామన్నారు. వాంద్రం రోడ్డు 1.5 కిలో మీటర్లు, రూ.కోటి, జక్కరం నుండి బొండాడ 4 కిలో మీటర్లు. రూ.1.85 కోట్లు, గొల్లలకోడేరు నుండి వేంద్ర వరకు 2.5 కిలో మీటర్లు, రూ.2.50 కోట్లు, వేంద్ర పేపర్ మిల్లు నుండి గ్రామ శివారుకు 2.5 కిలో మీటర్లు, రూ.2.50 కోట్లు నిధులు మంజూరై టెండర్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. అలాగే పెదకాపవరం నుండి పాములపర్రు సీఆర్ఎఫ్ ఫండ్స్ రూ.25 కోట్లతో, పెదకాపవరం నుండి క్రొవ్విడి వరకు రూ.22 కోట్లతో, చినమిల్లిపాడు నుండి అజ్జమూరు వరకు రూ.25 కోట్లు రోడ్డు నిర్మాణ పనులు 50 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు. ఇంత గొప్పగా నియోజకవర్గంలో రోడ్లు వేస్తుంటే టీడీపీ ఎమ్మెల్యే కళ్ళకు ఎందుకు కనబడటం లేదంటే ఆయన నియోజకవర్గంలో ఉండరని ఆయన వ్యాపారాలు ఆయనకు ముఖ్యమని మండిపడ్డారు. తనను నమ్మి తన పక్కన స్థానం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే శివరామరాజును మోసం చేసిన వ్యక్తి నీతి సూత్రాలు వల్లించడం విడ్డూరంగా ఉందన్నారు. అందుకే ప్రస్తుతం నియోజకవర్గంలో టీడీపీ రెండు ముక్కలైపోయిందన్నారు. ఎక్కువ మంది రామరాజు కంటే శివరామరాజు బెటరని ఆయనతో ఉంటున్నారన్నారు. అంతేకాక నియోజకవర్గంలోని ఆక్వా రైతులను నట్టేట ముంచేసిన వ్యక్తి అని అన్నారు. కరోనా సమయంలో రైతులకు తాను కేజీకి రూ.200 ఇప్పిస్తుంటే ఎమ్మెల్యే రైతులను దారుణంగా మోసం చేసి కేజీ రొయ్యలు రూ.60కే కొనుగోలు చేసి వాటిని తాను అమ్ముకుని కోట్లు గడించి రైతులను ముంచేశాడని అన్నారు. కాళ్ల మండలం ఏలూరుపాడులో ఐస్ ఫ్యాక్టరీ అని అనుమతి తీసుకుని రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ నిర్వహించేందుకు ఎవరు అనుమతి ఇచ్చారో తేలుస్తామని అన్నారు. తాను గడప గడపకు మన ప్రభుత్వంలో 57 సచివాలయాలు పూర్తి చేసి సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పున రూ.11.20 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందీకాక ప్రభుత్వ నిధులతో రోడ్లు వేసి డ్రెయిన్‌లు నిర్మాణం చేశామన్నారు. ప్రతి గ్రామంలోనూ రోడ్డు వేశాను, డ్రెయిన్ కట్టాను అని చెప్పే దమ్ము తనకు ఉందని కానీ ఎమ్మెల్యే రామరాజు ఏం చేసారో చెప్పే దమ్ము అయనకు ఉందా అని సవాల్ విసిరారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఏ గ్రామానికి రమ్మని చెప్పినా అక్కడికి వస్తామన్నారు. నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరికునేది లేదని త్వరలోనే ప్రజలు రామరాజుకు తగిన బుద్ధి చెబుతామన్నారు. సమావేశంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి, సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉప సర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్ వర్మ, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, రణస్తుల మహంకాళి, పార్టీ జిల్లా కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, కరిమెరక శివనాగరాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కరిమెరక మల్లికార్జున, కమతం బెనర్జీ, సిరింగి కుమారి ,అందుకూరి రాజు, గుండాబత్తుల సుబ్బారావు, రాయి సతీష్, అంగర రాంబాబు, శేషాద్రి శ్రీను, బడుగు బాలాజీ, బొచ్చా అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

సీఎం జగన్ పర్యటనను విజయవంతం చేయాలి



సమావేశానికి హాజరైన వైఎస్సార్ సీపీ శ్రేణులు

వీరవాసరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భీమవరం పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు పిలుపునిచ్చారు. పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం బుధవారం కొణితివాడ శివారు గవరపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా దీవెన నిధులను లబ్ధిదారులకు భీమవరంలో బటన్ నొక్కి జమ చేయడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. డిసెంబర్ 8వ తేదీన భీమవరంలో తలపెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను ప్రతి ఒక్క వైఎస్సార్ కుటుంబ సభ్యులు విజయవంతం చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

ఉండి: జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి జీవీకే మల్లికార్జునరావు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలోని లబ్ధిదారులంతా ఇళ్లు కట్టుకునేలా ప్రతి ఒక్కరితోనూ మాట్లాడాలని సూచించారు. 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంపై అధికారులు ఆయా గ్రామాల్లో తప్పనిసరిగా ప్రజలు, క్రీడాకారులకు అవగాహన కల్పించాలన్నారు. అనుకూలమైన ఆట స్థలాలను సిద్ధం చేయాలని సూచించారు. ఆసక్తి గల వారంతా రిజిస్ట్రేషన్‌లు చేయించుకునేలా చూడాలన్నారు. ప్రజలంతా తమ ఓటు విలువను తెలుసుకుని దానిని కాపాడుకునేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే రీ సర్వే కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు కె.కొండలరావు, వాణి ప్రభాకరరావు, ఎవ్వీ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే నిజమైన అభివృద్ధి

ఉండి: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచే రాష్ట్ర ప్రజలంతా అభివృద్ధి చెందుతున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. నియోజకవర్గ కేంద్రం ఉండి నాల్గో సచివాలయం పరిధిలో సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉప సర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్ వర్మ ఆధ్వర్యాన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి ప్రజలకు అందిన లబ్ధి వివరాలతో కూడిన బ్రోచర్‌లను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా నిజమైన అభివృద్ధిని చూస్తున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు తన పచ్చచొక్కాలకు పంపకాలు చేసి వారి అభివృద్ధే రాష్ట్ర ప్రజలందరి అభివృద్ధిగా ప్రచారం చేశారన్నారు. చంద్రబాబు పాలనలో అన్ని రంగాల్లోనూ అవినీతి పేరుకుపోయిందన్నారు. చంద్రబాబు పాలనలో నీతి, నిజాయితీకి ఆనవాళ్ళు కూడా లేవని ఎద్దేవా చేశారు. కానీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎవరి జోక్యం లేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నారన్నారు. కానీ గత చంద్రబాబు పాలనలో వృద్ధులు, వితంతువులకు పింఛన్ ఇవ్వాలన్నా లంచం ఇవ్వాల్సి వచ్చేదన్నారు. అంతటి దుర్మార్గపు పాలనకు చమగీతం పాడిన ప్రజలు ఇప్పుడు దర్జాగా సంక్షేమ పథకాలు పొందుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో లబ్ధిదారులు చాలా గౌరవంగా పథకాలు పొందుతున్నారన్నారు. అందుకే ఇంటింటికీ వెళుతున్న వైఎస్సార్ సీపీ నాయకులను ఎంతో గౌరవంగా స్వాగతిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, రణస్తుల మహంకాళి, పార్టీ జిల్లా కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, కరిమెరక శివనాగరాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కరిమెరక మల్లికార్జున, కమతం బెనర్జీ, సిరింగి కుమారి, అందుకూరి రాజు, గుండాబత్తుల సుబ్బారావు, రాయి సతీష్, అంగర రాంబాబు, శేషాద్రి శ్రీను, బడుగు బాలాజీ, బొచ్చా అచ్చారావు, కన్నా సాహెబ్, అందుకూరి రాజు, బులుసు రామకృష్ణ, ఛార్లెస్, అంగర సునీల్ పాల్గొన్నారు.



ఉండిలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు